క్లుప్తంగా

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, తదితరులు

ఆత్మకూరురూరల్‌: మండలంలోని కరటంపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబ్‌లను ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, మండల జేసీఎస్‌ కన్వీనర్‌ వల్లభనేని రాజేంద్ర పంపిణీ చేశారు. డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి విద్యార్థులతో భారత రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు గార్లపాటి వేణుగోపాల్‌ నాయుడు, హెచ్‌ఎం మాలకొండలరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గంగమ్మ గుడి నిర్మాణానికి శంకుస్థాపన



గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణ భూమి పూజ చేస్తున్న దృశ్యం

ఆత్మకూరు: టీటీడీ శ్రీవాణి ట్రస్ట్‌ ద్వారా ఇటీవల నిధులు మంజూరైన గంగమ్మతల్లి ఆలయ నిర్మాణ పనులకు సోమవారం భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని చెరువు సమీపంలో ఉన్న గంగమ్మతల్లి పాత ఆలయాన్ని తొలగించి పునః నిర్మాణ పనులకు వైఎస్సార్‌సీపీ నాయకులు, జేసీఎస్‌ కన్వీనర్‌ డాక్టర్‌ సీహెచ్‌ ఆదిశేషయ్య, మంజూషా దంపతుల చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌ రెడ్డి, జిల్లా యువజన నాయకుడు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు రాజశేఖర్‌, కొండా వెంకటేశ్వర్లు, సూరా భాస్కర్‌రెడ్డి, గంగాధర్‌ రెడ్డి, పి వెంకట రమణయ్య, పెంచలయ్య, చిల్లూరు వెంకటేశ్వర్లు, ప్రకాష్‌, దేవరాల చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

జగమెరిగిన జాతర

సంప్రదాయాల మేళవింపు.. పూర్వీకుల మూలాలను తెలియజేస్తూ అల్లూరు గ్రామదేవత పోలేరమ్మ జాతరకు సర్వం సిద్ధమైంది. జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే పోలేరమ్మ ఉత్సవాల్లో అల్లూరుకు విశిష్ట స్థానం ఉంది. దశాబ్దాలుగా జగమెరిగిన జాతరగా పోలేరమ్మ గ్రామోత్సవం దశదిశలా ప్రాచుర్యం పొందింది. లక్షల మంది హాజరవుతారు. ప్రతి ఏటా సంక్రాంతికి ముందు నిర్వహించే అమ్మవారి జాతరకు జిల్లా నలు మూలల నుంచే కాకుండా దేశ విదేశాల్లో స్థిరపడిన అల్లూరీయులంతా తరలివస్తారు. సంక్రాంతి కన్నా ఘనంగా అమ్మవారి జాతర నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీ.

- నేడు పోలేరమ్మ గ్రామోత్సవం
- అల్లూరు పట్టణంలో కోలాహలం
- జాతర ఘట్టాలకు విస్తృత ఏర్పాట్లు



పోలేరమ్మ ప్రతిమ చిత్రం



విశేష పుష్పాలంకరణలో పోలేరమ్మ ఆలయం (ఫైల్‌)

కావలి: అల్లూరు జగజ్జననీ పోలేరమ్మ జాతర ఘట్టం ప్రారంభమైంది. జిల్లాకే తలమానికంగా.. ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు జాతర ఏర్పాట్లు పూర్తి చేశారు. సంక్రాంతి పండగకు ముందు వచ్చే మంగళవారం అల్లూరు గ్రామ దేవత పోలేరమ్మ గ్రామోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. జగమెరిగిన జాతరగా గుర్తింపు పొందిన గ్రామ దేవత పోలేరమ్మ తిరునాళ్లకు రెండు రోజుల ముందు నుంచే ఊరంతా కోలాహలంగా మారింది. ఇప్పటికే అల్లూరుకు భక్తుల రద్దీ మొదలైంది. జిల్లాలో అల్లూరుది ప్రత్యేక స్థానం. పంటల అల్లూరుగా, డెల్టా ఏరియాలో అత్యధిక ఆయకట్టు సాగయ్యే ప్రాంతంగానే కాకుండా గ్రామదేవత పోలేరమ్మ స్వయంభువుగా వెలసిన క్షేత్రంగా ప్రసిద్ధి. గడిచిన నాలుగేళ్ల నుంచి వర్షాలు సమృద్ధిగా పడి రైతాంగం పచ్చగా ఉండడంతో అమ్మవారి ఉత్సవాలు మరింత ఘనంగా నిర్వహించనున్నారు.

ఇదీ అమ్మవారి వృత్తాంతం

భారతీయ సంస్కృతిలో గ్రామదేవతలకు విశిష్ట స్థానం ఉంది. అతివృష్టి వచ్చినా, అనావృష్టి వేధించినా, అంటు వ్యాధులు ప్రబలినా, అంతుచిక్కని సమస్యలు ఎదురైనా ముందుగా గ్రామదేవతలనే శరణు కోరేవారు. గ్రామాలను కాచే అమ్మవార్ల కరుణ, కటాక్షాలతోనే పల్లెలు ప్రశాంతంగా ఉంటాయనే విశ్వాసంతో పూర్వీకులు ప్రతి ఏటా ఘనంగా ఉత్సవాలు నిర్వహించేవారు. ఈ కోవలో అల్లూరు గ్రామదేవతగా, స్వయంభువుగా వెలసిన పోలేరమ్మకు సుమారు 700 సంవత్సరాల నుంచి క్రమం తప్పకుండా ప్రతి ఏటా సంక్రాంతికి ముందు వచ్చే మంగళవారం రోజున ఘనంగా గ్రామోత్సవం నిర్వహిస్తున్నారు.

అద్భుత ఘట్టంగా అమ్మవారి ఆవిర్భావం

సుమారు 800 ఏళ్లకు పూర్వం వడ్లమోపూరులో (ఇప్పటి నార్త్‌మోపూరు)ని మేడా వంశీయుల ఇంట్లో పోలేరమ్మ ఉద్భవించినట్లు పూర్వీకుల విశ్వాసం. అప్పట్లో రైతుల ఇళ్లలో ఆహార ధాన్యాలు నిల్వ చేసుకునేందుకు పెద్ద పెద్ద బొట్టలు ఉండేవి. వాటిల్లో ధాన్యం నిల్వ చేసుకునేవారు. మేడా వంశీయుల ఇంట్లో ఉన్న తైదుల బుట్టలో తైదులు ఎత్తుగా ఉబ్బి కింద పడిపోతుండటంతో బుట్టను పరిశీలించగా ఓ రాతి శిల కనిపించింది. అదే రోజు రాత్రి ఇంటి యజమాని కలలో అశరీర వాణి 'నేను అల్లూరు గ్రామదేవత పోలేరమ్మను.. నన్ను అక్కడే పెట్టి పూజించండని' సందేశమించింది. దీంతో అల్లూరులో తమకు చెందిన తోటలో శిలను ప్రతిష్ఠించినట్లు చెబుతారు. పోలేరమ్మ శిల ప్రతిష్ఠించిన తర్వాత అల్లూరుకు అన్నీ విధాలా కలిసి రావడంతో గ్రామస్తుల ఇలవేల్పుగా కొలుస్తూ సువిశాలమైన గుడి కట్టించి ప్రతి ఏటా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

మూలాలను గుర్తుచేసేలా ఉత్సవం

అల్లూరు పోలేరమ్మకు ప్రతి ఏటా నిర్వహించే ఉత్సవాలు సంస్కృతి సంప్రదాయల మేళవింపుగా, పూర్వీకుల మూలాలను గుర్తు చేసేలా అన్నీ వర్గాల ప్రజల భాగస్వామ్యం ఉండేలా సాగుతాయి. పండగ నెల ప్రారంభమైన మొదటి మంగళవారం తొలి చాటింపు, రెండో మంగళవారం మలి చాటింపు, మూడో మంగళవారం ఘనంగా గ్రామోత్సవం నిర్వహించడం తరతరాలుగా కొనసాగుతోంది. ఈ క్రమంలో మంగళవారం గ్రామోత్సం ఘనంగా నిర్వహించేందుకు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సహకారం, అల్లంపాటి లోకేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారి భక్తులు, దాతలు, యువత, గ్రామ ప్రజలను సమన్వయం చేసుకుంటూ కార్యనిర్వాహకులు మన్నెమాల సుకుమార్‌రెడ్డి విస్తృత ఏర్పాట్లు చేశారు.

గ్రామోత్సవ జరిగేదిలా..

ఉదయం 6 గంటలకు బంగారు చీర, బంగారు ఆభరణాలతో ప్రత్యేక దర్శనం, 6.30 గంటలకు అమ్మవారి గ్రామ పూజా కార్యక్రమం, 7 గంటలు నుంచి నితరంతర దర్శనం, 7.30 గంటలకు అమ్మవారి ఆచార మహిళల సద్ది ఊరేగింపు కార్యక్రమం, 8 గంటల నుంచి అమ్మవారి వేప చెట్టు వద్ద సద్ది కార్యక్రమం, మధ్యాహ్నం 1.30 గంటల నుంచి 3 గంటలు వరకు ఆచార సంప్రదాయం ప్రకారం కొమ్మలోళ్ల ద్వారా పోలేరమ్మ (కాంఘ్యం) కథా కార్యక్రమం, సాయంత్రం 4.30 గంటలకు పోతురాజు దగ్గర అమ్మవారి చలిపిండి పానకాల నివేదన కార్యక్రమం, 5 గంటలకు అమ్మవారి కుంభం కార్యక్రమం, రాత్రి 7 గంటలకు అమ్మ వారికి గ్రామ పల్లకి సేవ, 7.30 గంటలకు అమ్మవారి ముద్రగడ పావనం, 8 గంటల నుంచి ఆచారం ప్రకారం యాదవ రాజుల గంగపెట్టె, వీరతాళ్లు, అరుంధతీయుల కత్తి ఆచార కార్యక్రమం, రాత్రి 11 గంటల నుంచి ఆచార పలకలు, బొల్లి ఆవు, బసవదేవుడు, ముద్రగడ పావనం, అరుంధతీయులు కత్తి ఆచార సంప్రదాయం, యాదవ రాజుల వీరతాళ్ల గంగపెట్టె, రజకుల కాగడాల వెలుగులు, నాయీబ్రాహ్మణ వాయిద్యాలు తదితర ఆచార సంప్రదాయ కార్యక్రమాలు జరుగుతాయి. ట్రాలీ పాటకచ్చేరి, సాంస్కతిక కార్యక్రమాలతో గ్రామ పోలేరమ్మ తల్లి పూల పల్లకీలో అత్యంత వైభవంగా గ్రామ ఉత్సవ ఊరేగింపు కార్యక్రమం ప్రారంభమవుతోంది.

అలరించనున్న సాంస్కృతిక కార్యక్రమాలు

సినీ, టీవీ, తెలంగాణ జానపద కళాకారులు, సంగీత వాయిద్యాలు, నేపథ్య గాయనీ గాయకులతో భారీ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.



ఆలయ ముందు భాగంలో పుష్పాలతో అలంకరిస్తున్న దృశ్యం



విద్యుత్‌ వెలుగులతో అమ్మవారి కటౌట్‌



ఆలయం వ్యూ

ఇరిగేషన్‌ కార్యాలయంలో చోరీ

వింజమూరు (ఉదయగిరి): వింజమూరులోని ఇరిగేషన్‌ కార్యాలయంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తలుపులు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఇరిగేషన్‌ అధికారులు సోమవారం కార్యాలయానికి వచ్చే సరికి తలుపులు పగలగొట్టి ఉండడాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కార్యాలయంలో ఉన్న ఇనుప సామగ్రి కోసం తలుపులు పగలగొట్టి అందులో ఉన్న కొంత సామగ్రిని తీసుకెళ్లారు. మరికొంత సామగ్రిని బస్తాల్లో కట్టి వెనుక వైపు చిల్లచెట్ల పొదల్లో దాచారు. ఇరిగేషన్‌ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వాగును ఆక్రమించిన టీడీపీ నేత



సంగం: మండలంలోని తలుపూరుపాడుకు చెందిన టీడీపీ నేత మీరామొహిద్దీన్‌ వాగును ఆక్రమించి, వరి సాగు చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని అదే గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత కరిముల్లా సోమవారం తహసీల్దార్‌ నాగరాజుకు ఫిర్యాదు చేశాడు. కరిముల్లా మాట్లాడుతూ తలుపూరుపాడు గ్రామానికి శ్రీకొలను పొలాలు, గురువారెడ్డి చెరువు నుంచి వర్షపు వరద, పొలాల కలక పులక నీరు చౌటవాగు ద్వారా దువ్వూరు చెరువులోకి వస్తుందన్నారు. ఆ ప్రాంతంలో టీడీపీ నాయకుడు ఇసుక బస్తాలు అడ్డంగా వేసి ఆక్రమణలకు ప్రయత్నిస్తున్నాడని పేర్కొన్నారు. దీని వల్ల సుమారు 50 ఎకరాల వరిపైరుకు సాగునీటికి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటూ నష్టపోతారన్నారు. సంబంధిత శాఖల అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన కనిపించలేదన్నారు.

ఆడుదాం ఆంధ్రా సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూరురూరల్‌: ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్లో భాగంగా ఈ నెల 10, 11, 12 తేదీల్లో ఆత్మకూరు మండలం, మున్సిపాలిటీ సంయుక్తంగా క్రికెట్‌ పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఐజాక్‌ ప్రవీణ్‌ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్‌ కళాశాల, ఎస్‌ఆర్‌జే డిగ్రీ కళాశాల క్రీడా మైదానాల్లో జరిగే క్రికెట్‌ పోటీలకు 29 జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. మండల స్థాయిలో విజేతగా నిలిచిన జట్లను నియోజకవర్గ స్థాయికి ఎంపిక చేస్తామని తెలిపారు.

నమ్మకానికి నిలువెత్తు రూపం జగనన్న

- అవ్వాతాతల మోముల్లో ఆనందం
- పొదుపు మహిళలకు అండ



కలిగిరిలో వైఎస్సార్‌ పెన్షన్‌ కానుక నగదును పంపిణీ చేస్తున్న సమన్వయకర్త మేకపాటి

కలిగిరి: 'నమ్మకానికి నిలువెత్తు రూపం జగనన్న. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నారు. ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్‌ పెన్షన్‌ కానుకను రూ.3 వేలు చేయడంతో అవ్వాతాతల మోముల్లో ఆనందం వెల్లివిరుస్తుంది' అని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. కలిగిరిలో వైఎస్సార్‌ పెన్షన్‌ కానుక పంపిణీ సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సమన్వయకర్త మేకపాటి మాట్లాడుతూ సచివాలయం, వలంటీర్ల ద్వారా కులమతాలు, పార్టీలకు అతీతంగా ఎటువంటి సిఫారస్సులు, అవినీతికి తావులేకుండా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. డ్వాక్రా మహిళలకు విరివిగా వడ్డీ లేని రుణాలు అందించడం ద్వారా కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకోగలుగుతున్నారన్నారు. పింఛను లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా 1వ తేదీ ఉదయాన్నే వలంటీర్లు ఇళ్ల వద్దకు వచ్చి నగదు అందిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఉదయగిరి ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండలంలోని 253 స్వయం సహాయ సంఘాలకు వడ్డీ లేని రుణాలకు సంబంధించిన రూ.10.52 కోట్ల విలువైన చెక్కును పంపిణీ చేశారు. కలిగిరి పంచాయతీ డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్‌ కాటం రవీంద్రారెడ్డి, మండల జేసీఎస్‌ కన్వీనర్‌ సీహెచ్‌ సుబ్బారెడ్డి, పీఏసీఎస్‌ చైర్మన్లు శ్రీనివాసులురెడ్డి, మస్తాన్‌రెడ్డి, ఆదిశేషారెడ్డి, సర్పంచ్‌ రాగి దివ్య, ఉపసర్పంచ్‌ పాలూరు కొండారెడ్డి, ఎంపీడీఓ జి. వెంకటేశ్వరరావు, ఈఓపీఆర్డీ వెలుగోటి మధు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల చదువుకు భరోసా



ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థులతో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి



ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ట్యాబ్‌లు అందజేస్తున్న దృశ్యం

- మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

కలిగిరి: ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల్లో కార్పొరేట్‌ స్థాయిలో విద్యను అందిస్తూ వారి చదువుకు భరోసా కల్పిస్తున్నారని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. కలిగిరిలోని ఏపీ మోడల్‌ స్కూల్‌, జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల్లో 8వ తరగతి విద్యార్థులకు సోమవారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతిదీవెన కార్యక్రమాల ద్వారా తల్లిదండ్రులు పిల్లలను ధీమాగా ఉన్నత చదువులు చదివించుకోగలుగుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాల్లో ఇంగ్లిష్‌ మీడియం, డిజిటల్‌ విద్యాబోధన పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవడానికి ఎంతో దోహదపడుతాయన్నారు. నాడు–నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోయన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, వసతి గృహల్లో పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నారన్నారు. మోడల్‌ సూల్‌లో మినరల్‌ వాటర్‌ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రి రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్‌ కాటం రవీంద్రారెడ్డి, సర్పంచులు దేవనబోయిన వెంకటసుబ్బయ్య, రాగి దివ్య, ఉపసర్పంచ్‌ పాలూరు కొండారెడ్డి, ప్రిన్సిపల్‌ అన్నవరపు శ్రీను, విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యారంగానికి అధిక ప్రాధాన్యం

ఆత్మకూరు: రాష్ట్రంలో వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎంఈఓ షేక్‌ నజీర్‌, చైర్‌పర్సన్‌ జి వెంకటరమణమ్మ ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ వేల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన నాడు–నేడుతో పాఠశాలల రూపురేఖలు మార్చడంతో పాటు అమ్మఒడి, విద్యాదీవెన పథకాలు అమలు చేస్తూ ట్యాబ్‌లు సైతం ఇవ్వడం ద్వారా విద్యా వ్యవస్థలో సమూల మార్పు తెచ్చిన ఘనత సీఎం జగనన్నకు దక్కుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్‌ మీడియం పూర్తి స్థాయిలో ప్రవేశ పెట్టడంతో పాఠశాలల్లో హాజరు శాతం పెరిగిందన్నారు. 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం అనంత లక్ష్మి, ఉపాధ్యాయుడు కె మధుసూదన్‌ శర్మ, విద్యా కమిటీ చైర్మన్‌ మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

దార్శనికుడు డాక్టర్‌ అంబేడ్కర్‌



ఆత్మకూరు: అంబేడ్కర్‌ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



కరటంపాడులో..



అనుమసముద్రంపేటలో..

ఆత్మకూరు: డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ దేశానికి దార్శనికుడని పలువురు వక్తలు కొనియాడారు. విజయవాడలో సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 19న 125 అడుగుల అంబేడ్కర్‌ విగ్రహాన్ని ఆవిష్కరించనున్న నేపథ్యంలో సోమవారం పట్టణంలోని అంబేడ్కర్‌ విగ్రహం దగ్గర జన్‌ భాగీదారి కార్యక్రమాన్ని మున్సిపల్‌ కమిషనర్‌ బి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు, మున్సిపల్‌ కౌన్సిల్‌ సభ్యులు అంబేడ్కర్‌ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్‌ జి వెంకట రమణమ్మ, వైస్‌ చైర్మన్లు డాక్టర్‌ కేవీ శ్రావణ్‌కుమార్‌, షేక్‌ సర్దార్‌, పార్టీ పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌ రెడ్డి, కౌన్సిలర్లు తిరుపతమ్మ, కామాక్షయ్య నాయుడు, నాయకులు వైవీ రమణారెడ్డి, నోటి వినయ్‌కుమార్‌ రెడ్డి, చిన్నపరెడ్డి, సయ్యద్‌ జమీర్‌, ముజీబ్‌, కొండా వెంకటేశ్వర్లు, బాల అంకయ్య, ఆంద్రా సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరురూరల్‌: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం భారత రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞలు నిర్వహించారు. మండలంలోని కరటంపాడులో ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్‌ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఐజాక్‌ ప్రవీణ్‌, మండల జేసీఎస్‌ కన్వీనర్‌ వల్లభనేని రాజేంద్ర, సచివాలయ కన్వీనర్‌ రఫీ, సచివాలయ ఉద్యోగులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సంగం: స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద ఉన్న అంబేడ్కర్‌ విగ్రహం వద్ద సోమవారం అధికారులు జన్‌ భాగీదారి కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేడ్కర్‌ విగ్రహానికి పూలమాలలు వేసి విద్యార్థులతో కలిసి రాజ్యాంగ ప్రవేశ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ రమణమ్మ, తహసీల్దారు నాగరాజు, ఎంపీడీఓ గోపీ, వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్‌ కంటాబత్తిన రఘునాథ్‌రెడ్డి, ఎంఈఓలు జానకీరాం, మల్లయ్య, వైద్యాధికారి శ్రీనివాసులరెడ్డి, దళిత నాయకులు కృష్ణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సోమశిల: అనంతసాగరం కె రాజునగర్‌లోని అంబేడ్కర్‌ విగ్రహం వద్ద సోమవారం ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, సర్పంచ్‌ శోభ, శాప్‌ డైరెక్టర్‌ కాలువ నరసింహులు, తహసీల్దారు సుభాషిణి, ఎంపీడీఓ మధుసూదన్‌రావు, పార్టీ నాయకులు బట్రెడ్డి జనార్దన్‌రెడ్డి, పెయ్యల ఈశ్వరయ్య, ఎంఈఓ–2 కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జేవీవీ నాయకులు వేము పెంచలయ్య, లైబ్రేరియన్‌ డి నారాయణరావు తదితరులు జన్‌ భాగీదారి కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక గ్రంథాలయం, ప్రాథమిక పాఠశాల, మండల సమాఖ్య కార్యాలయంలో అంబేడ్కర్‌ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనుమసముద్రంపేట: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో సోమవారం జన్‌ భాగీదారి నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామూహిక రాజ్యాంగ ప్రవేశిక పఠనం చేశారు. విద్యార్థులకు డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ సామాజిక న్యాయం అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

చేజర్ల: చేజర్ల బస్టాండ్‌ సెంటర్‌లోని డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ విగ్రహం వద్ద సోమవారం ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో జన్‌ భాగీదారి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయం, వైఎస్సార్‌ క్రాంతి పథం కార్యాలయంలో అంబేడ్కర్‌ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చేజర్ల హైస్కూల్‌ విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్‌ కృష్ణ, ఏపీఎం సుజన, ఏపీఓ వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం హైమావతి, సర్పంచ్‌లు వెంకటేశ్వర్లు, బలరామిరెడ్డి, ఈఓపీఆర్డీ రామయ్య, నాయకులు ఆనంద్‌రెడ్డి, రత్నారెడ్డి, ఏ పెంచలయ్య, వీరాస్వామి, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి: ఉదయగిరిలో ఉన్న అంబేడ్కర్‌ విగ్రహానికి సోమవారం స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు జన్‌ భాగీదారి కార్యక్రమంలో భాగంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్‌ సభ్యుడు షేక్‌ గాజుల తాజుద్దీన్‌, ఎంపీడీఓ ఈశ్వరమ్మ, ఈఓపీఆర్డీ మల్లికార్జున, ఎంఈఓ మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

వరికుంటపాడు: జన్‌ భాగీదారి కార్యక్మంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న డాక్టర్‌బీఆర్‌ అంబేడ్కర్‌ విగ్రహాలకు సోమవారం అధికారులు, ప్రజాప్రతినిధులు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. తిమ్మారెడ్డిపల్లెలో తహసీల్దార్‌ ఎస్‌.మల్లిఖార్జున, ఎంపీడీఓ చేవూరి శ్రీదేవి తదితరులు అంబేడ్కర్‌ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డిపల్లి, వరికుంటపాడు సర్పంచ్‌లు నారాయణమ్మ, దిలీప్‌కుమార్‌, ఎంపీటీసీ సభ్యులు వసంతకుమారి, సొసైటీ అధ్యక్షుడు రామాంజనేయులు, మాజీ ఏఎంసీ చైర్మన్‌ ఆలీఅహ్మద్‌, కో ఆప్షన్‌ సభ్యుడు జిలానీబాషా, నాయకులు తిరుపతినాయుడు, ఓబయ్య, శ్రీనివాసులు, మధు తదితరులు పాల్గొన్నారు.

కొండాపురం: కొండాపురంలో డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ విగ్రహం వద్ద స్థానిక పంచాయతీ కార్యదర్శి సీహెచ్‌ ప్రదీప్‌ ఆధ్వర్యంలో జన్‌ భాగీదారి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ నారాయణ, పంచాయతీ కార్యదర్శి పృథ్వీ, గానుగపెంట సర్పంచ్‌ ఎం.మల్లికార్జున, వైఎస్సార్‌ సీపీ నాయకులు దాసరి వెంకటేశ్వర్లు, దాములూరి చినమాలకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరు: జన్‌ భాగీదారి కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక బస్టాండ్‌ సెంటర్‌లోని అంబేడ్కర్‌ విగ్రహానికి అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌ చంద్రశేఖర్‌, కమిషనర్‌ ఫణికుమార్‌, వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యుడు నీలం సాయికుమార్‌, నాయకులు చెంతాటి కరుణాకర్‌, షేక్‌ ఉస్మాన్‌, సుధ, శ్రీను, డి వెంకటరమణయ్య, తదితరులు పాల్గొన్నారు.



చేజర్లలో..



సంగంలో...



అనంతసాగరంలో..

అంబేడ్కర్‌ లక్ష్య సాధన దిశగా అడుగులు



అంబేడ్కర్‌ విగ్రహానికి నివాళుల అనంతరం ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: అంబేడ్కర్‌ లక్ష్య సాధన దిశగా అడుగులు వేస్తూ ఎస్సీ, ఎస్టీ బీసీలకు 50 శాతం పదవులు కేటాయించి, వారికి సముచిత గౌరవం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డిదే అని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. కావలి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో ఉన్న అంబేడ్కర్‌ విగ్రహానికి సోమవారం ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. విజయవాడ నడిబొడ్డున రూ.404 కోట్లతో నిర్మించిన 125 అడుగుల అంబేడ్కర్‌ విగ్రహాన్ని ఈ నెల 19న ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌ రెడ్డి ఆవిష్కరించనున్నారన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేడ్కర్‌ స్ఫూర్తి భావితరాలకు తెలిసేలా జన్‌ భాగీదారి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు పందిటి కామరాజు, పార్టీ జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు, నాయకులు కుందుర్తి శ్రీనివాసులు, కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ, మాజీ కౌన్సిలర్లు, పట్టణ కావలి మండల నాయకులు పాల్గొన్నారు.



కొండాపురంలో..



వరికుంటపాడు: తిమ్మారెడ్డిపల్లెలో..



ఉదయగిరిలో..



అల్లూరులో..